క్లుప్తంగా

ఇసుక విక్రయాలు ప్రారంభం



అనుమంచిపల్లి(జగ్గయ్యపేట): గ్రామంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న స్టాక్ పాయింట్‌వద్ద ఇసుక విక్రయాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ సోమవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శేషగిరి మాట్లాడుతూ ప్రభుత్వం టన్ను ఇసుక ధర రూ.290గా నిర్ణయించిందన్నారు. ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు విక్రయాలు సాగుతాయన్నారు. ప్రస్తుతం స్టాక్ పాయింట్ వద్ద 58వేల క్యూబిక్ మీటర్లు ఇసుక ఉందన్నారు. ఇసుక కావలసినవారు తీసుకు వెళ్లాలని కోరారు. కార్యక్రమంలో డిటి నాగ రాజు, సచివాలయ ఉద్యోగులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఇది ఇలా ఉండగా స్టాక్ పాయింట్ల వద్ద ఇసుక విక్రయాల ప్రారంభోత్సవానికి ప్రోటోకాల్ ప్రకారం తనను ఆహ్వానించలేదని, ఈ విషయంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని గ్రామ సర్పంచి పాతకోటి త్రివేణినాయుడు తెలిపారు.

పోలీసులపై చర్యలు తీసుకోవాలి : సీఐటీయూ



బూదవాడ(జగ్గయ్యపేట): అల్ట్రాటెక్ కర్మాగారం వద్ద బూదవాడ గ్రామస్తులపై పోలీసులు లాఠీఛార్జి చేయడం దారుణమని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వర రావు అన్నారు. పోలీసుల లాఠీఛార్జిలో గాయపడ్డ పలువురుని సోమవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్మాగారంలో పేలుడు కారణంగా మృతిచెందిన, గాయపడిన వ్యక్తుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ ఫ్యాక్టరీ యాజమాన్యంతో చర్చించేందుకు వచ్చిన గ్రామస్తులపై పోలీసులు లాఠీఛార్జి చేయడం బాధాకరమన్నారు. ఈ ప్రమాద ఘటనకు యాజమాన్యం, ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. లాఠీచార్జి చేసిన పోలీసులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఉమామహేశ్వరరావు, ఈ ప్రమాదంలో మృతి చెందిన ఆవుల వెంకటేష్ మృతదేహానికి నివాళులర్పించారు. ఆయన వెంట కార్మికసంఘం నాయకులు అజయ్‌కుమార్, శ్రీనివాసరావు, కోట కృష్ణ, శేషు, సోమేశ్వరరావు, గోపి, రవిశేఖర్, తదితరులు ఉన్నారు.

బీఎస్పీ పేట అధ్యక్షుడిగా కేవీ రత్నం



జగ్గయ్యపేట అర్బన్: స్థానిక విద్యానగర్‌లో సోమవారం బీఎస్పీ నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చల కూర పుష్పరాజు, సమావేశానికి అధ్యక్షత వహించిన ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొదమల ప్రభుదాసు మాట్లాడుతూ అల్ట్రాటెక్ కర్మాగారంలో జరిగిన ప్రమాదంలో చనిపోయిన వారికి రూ.కోటి, గాయపడిన వారికి రూ.50లక్షలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ అధ్యక్షునిగా నియమితులైన కేవీ.రత్నంకు ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు గంగవరపు దేవా నియామకపత్రాన్ని అందజేసి అభినందించారు. ఆపార్టీ రాష్ట్ర నాయకుడు రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు దొండపాటి శామ్యూల్, రాజశేఖర్, అశోక్, చింతల రమణ, హెప్సిబా పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై అప్రమత్తత అవసరం



జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేట పురపాలక సంఘ పరిధిలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున మున్సిపల్ అధికారులు, సిబ్బంది పారిశుద్ధ్యం మెరుగుపై అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ సీహెచ్.నాగమల్లేశ్వరరావు ఆదేశించారు. ప్రజలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. పట్టణ ప్రజలకు నీటిని అందించే ఆయా మంచినీటి ట్యాంకు(ఈఎల్ఎస్ఆర్)లను సోమవారం ఆయన ఇంజినీరింగ్ విభాగం సిబ్బందితో కలిసి పరిశీలించారు. వాటర్ ట్యాంకు చుట్టూత పారిశుద్ధ్య పరిస్థితిని, వాల్‌ఫిట్‌లను పరిశీలించారు. ముక్త్యాల రోడ్ సెంటర్‌లోని వాల్‌ఫిట్ అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించి వార్డు ఎమినిటీస్ సెక్రటరీ ఎంఎల్‌వీ ప్రసాద్(టౌన్ ఫిట్టర్)కు మెమో జారీ చేశారు.

మహానేత వైఎస్‌కు ఘన నివాళి

- గ్రామగ్రామాన వైఎస్ జయంతి వేడుకలు
- నివాళులర్పించిన నేతలు, కార్యకర్తలు, ప్రజలు
- పేదలకు అన్నదానం



నందిగామలో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



గంద్రాయిలో నివాళులర్పిస్తున్న నాయకులు



పోచంపల్లిలో కేక్ కట్ చేస్తున్న నాగిరెడ్డి, నాయకులు



నందిగామలో కేక్ కట్‌చేస్తున్న మాజీ ఎమ్మెల్యే జగన్‌మోహనరావు, ఎమ్మెల్సీ అరుణకుమార్, నాయకులు

నందిగామటౌన్: వైఎస్సార్ పేరే ఓస్ఫూర్తి అని, తెలుగు నేలపై మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఘనత ఓ చరిత్రలా చిరస్థాయిగా నిలిచిపోయిందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. స్థానిక గాంధీసెంటర్, వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ కుమార్‌తో కలిసి ఆయన, వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారీ కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ జగన్‌మోహనరావు మాట్లాడుతూ దేశానికి పట్టెడన్నం పెట్టే అన్నదాతల సంక్షేమమే పరమావధిగా వైఎస్సార్ పాలన సాగించారని కొనియాడారు. అభివృద్ధి పేరుతో వ్యవసాయ రంగాన్ని విస్మరించి గ్లోబలైజేషన్ వెంట పరుగులు పెట్టిన పాలకులకు మట్టివాసనను పరిచయం చేశారని గుర్తుచేశారు. పేద ప్రజలకు అండగా ఉండటమే కాకుండా వారి ప్రతి కష్టంలో పాలు పంచుకుని రాజన్నగా రాష్ట్ర ప్రజల హృదయాలలో వైఎస్సార్ సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నారని కొనియాడారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని రాజన్నగా పేద ప్రజలకు చేరువ చేసిన అతి ముఖ్యమైన పథకాలలో ఆరోగ్యశ్రీ పథకం ఒకటని పేర్కొన్నారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. నగర పంచాయతీ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌లు ఓర్సు లక్ష్మి, పాకాలపాటి కిరణ్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చల్లా బ్రహ్మేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మంగునూరి కొండారెడ్డి, నాయకులు మహ్మద్ మస్తాన్, పాములపాటి రమేష్, కన్నెగంటి జీవరత్నం, వడ్డెల్లి శ్రీను, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, మువ్వల శ్రీను, బండారు గంగమ్మ, నాయుడు ఉదయలక్ష్మి, ఎస్.వెంకటకుమారి, షేక్ ఫాతిమా, జాఫర్, పరిశా మల్లికార్జునరావు, బండారు వెంకట్రావ్, వీసం దుర్గారావు, మున్నా, బుగ్గినేని సురేష్, షేక్ యాకుబ్ అలీ, కొమ్ము విజయశేఖర్, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వత్సవాయి మండలంలో..

వత్సవాయి : దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలు వత్సవాయి మండలంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఆయా గ్రామాల్లోని మహానేత వైఎస్ విగ్రహాలకు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వత్సవాయిలో సర్పంచి భూక్యా సీతమ్మ, ఎంపీపీ కొలుసు రమాదేవి, జెడ్పీటీసీ యేశపోగు దేవమణిశ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు రంగిశెట్టి ముత్తయ్య, దబ్బాకుపల్లిలో సర్పంచి కొట్టె నగేష్, సయ్యద్‌బాబు, పండగ శ్రీను, పెంట్యాలవారి గూడెంలో సర్పంచి వడ్డే పరమయ్య, పోలంపల్లిలో మాజీ సొసైటీ అధ్యక్షులు కాటేపల్లి రవి, వైస్ ఎంపీపీ కాటేపల్లి రామలక్ష్మి, వేములనర్వలో మాజీ ఏఎంసీ చైర్మన్ పాదిలి పద్మాలక్ష్మీనారాయణ, కంభంపాడులో నరాల మధుసూదనరెడ్డి, వేమిరెడ్డి వెంకటనారాయణ రెడ్డి, మక్కపేటలో కొండబోలు బ్రహ్మం, కనగాల రమేష్, కేఆర్ భరద్వాజ్, కేవైఎస్ శర్మ, భీమవరంలో నాయకులు చింతకుంట్ల వెంకటరెడ్డి, గుండం రంగా రెడ్డి, గోపినేనిపాలెంలో కామినేని రాంబాబు, సర్పంచి బాణావతు శ్రీను, లింగాలలో కనకచందరరావు, జీవరత్నం, చిన్నమోదుగపల్లి, పెద్దమోగుదపల్లి గ్రామాల్లో సర్పంచి నేలవెల్లి వెంకటప్పయ్య, మంగొల్లులో సామినేని లక్ష్మీనారాయణ, అన్నెపాక నరసింహారావు, తాళ్లూరులో నలజాల నారాయణ, కన్నెవీడు, శింగవరం గ్రామాల్లో సర్పంచులు చావా దుర్గారాణి, పొన్నపూల ప్రశాంతి ఆధ్వర్యంలో వైఎస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్‌లు కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం కార్యకర్తలకు అల్పాహారాన్ని అందించారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి గాదెల రామారావు, చిరుమామిళ్ల ప్రభాకరరావు, భూక్యా రాజానాయక్, రంగిశెట్టి శ్రీకాంత్, ఎం రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వీరులపాడు మండలంలో..

వీరులపాడు: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అందించిన సువర్ణపాలనను తెలుగు ప్రజలు ఎన్నటికీ మరువరని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి కొనియాడారు. మండలంలో మహానేత వైఎస్సార్ జయంతిని ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. వైఎస్ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. అల్లూరులో మహానేత వైఎస్ విగ్రహానికి సర్పంచి బందెల రాణి, నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచులు మారపాక మహాలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు ఇప్పల సత్యనారాయణరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జంగా కోటిరెడ్డి, నాయకులు సాంబిరెడ్డి, మారపాక శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆయా గ్రామాల్లో..

మండలంలోని నరసింహారావుపాలెంలో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వైఎస్‌కు నివాళులర్పించిన వారిలో సర్పంచి బొమ్మిశెట్టి దుర్గాదేవి, నాయకులు బొమ్మిశెట్టి భాస్కరరావు, ఎంపీటీసీ సభ్యులు శీలం రమణారెడ్డి, పచ్చాల కోటేశ్వరరావు ఉన్నారు. జుజ్జూరులో సర్పంచి రమావత్ కోటి, షేక్ షహనాజ్ బేగం, పూలా రాంబాబు, షేక్ నాగుల్‌మీరా, జయంతిలో సర్పంచి మారపాక మహాలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు ఇప్పల సత్యనారాయణ రెడ్డి, జంగా కోటిరెడ్డి, ఇప్పల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మహానేత జయంతిని వైభవంగా నిర్వహించారు. కొణతాలపల్లిలో సర్పంచి నంద్రు సౌజన్య, ఉప సర్పంచి ఐలూరి నర్సిరెడ్డి, నువ్వుల విశ్వనాథం, జగన్నాధపురంలో బండి విజయ్‌పాల్ రెడ్డి, నరసింహారెడ్డి, బోడవాడ, జమ్మవరం గ్రామాల్లో సర్పంచి శీలం సంధ్య, భాస్కర్‌రెడ్డి, వెల్లంకిలో ఎంపీటీసీ సభ్యురాలు వేమిరెడ్డి కోటేశ్వరి, వేమిరెడ్డి సత్యనారాయణరెడ్డి, తాటిగుమ్మిలో సర్పంచి పలకా మోహన్ రెడ్డి, రాఘవరెడ్డి, డోర్నాల రవి, గూడెంమాధవరంలో సర్పంచి బండి సునీత, బండి మురళి, చనుమోలు వాసు, పొన్నవరంలో సర్పంచి షోడగిరి రాజశ్రీ, చట్టన్నవరంలో సర్పంచి చలమల దుర్గారావు, చౌటపల్లిలో సర్పంచి పల్లెపోగు పుల్లయ్య, ఉప సర్పంచి కోట సంగయ్య, పీఏసీఎస్ చైర్మన్ కోట రామారావు, దొడ్డదేవరపాడులో సర్పంచి చెంద్యాల రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు తోట నారాయణరావు, వీఅన్నవరంలో సర్పంచి జమ్ముల వరబాబు, జమ్ముల శేషగిరిరావు ఆధ్వర్యంలో మహానేత వైఎస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

పెనుగంచిప్రోలు మండలంలో...

పెనుగంచిప్రోలు: ప్రజల మనసెరిగిన పాలకుడు మహానేత, దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి అన్నారు. వెంకటాపురం, కె.పొన్నవరం, సుబ్బాయిగూడెం గ్రామాల్లో సోమవారం జరిగిన వేడుకల్లో జెడ్పీటీసీ, ఎంపీపీ తదితరులు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకటాపురం, సుబ్బాయిగూడెం సర్పంచ్‌లు కూచి నర్సయ్య, పాపినేని వెంకటేశ్వరరావు, మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, ఎంపీటీసీ సభ్యులు కీసర లోకేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు. పెనుగంచిప్రోలులో సర్పంచి పద్మకుమారి ఆధ్వర్యంలో మహానేత వైఎస్సార్ జయంతిని నిర్వహించారు. గ్రామంలోని నాలుగు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. వైఎస్సార్‌కు నివాళులర్పించిన వారిలో నెడ్‌క్యాప్ మాజీచైర్మన్ వేల్పుల రవికుమార్, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు, సొసైటీ అధ్యక్షులు గింజుపల్లి నరసింహారావు, మండల సమాఖ్య మాజీ అధ్యక్షురాలు కాకాని పద్మ, పూసల కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చేని కుమారి, ఉపసర్పంచి బాడిశ పాపారావు, నాయకులు ఉన్నారు. అదే విధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించారు.

కంచికచర్ల మండలంలో..

కంచికచర్ల : రైతును రాజును చేయడానికి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వేసిన ప్రతిఅడుగు ప్రజల గుండెల్లో ఆయనను రైతు బాంధవుడుగా నిలిపిందని నందిగామ మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్‌రావు పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతిని సోమవారం కంచికచర్ల మండలంలోని ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. కంచికచర్లలోని నెహ్రూబొమ్మసెంటర్, అంబేడ్కర్ నగర్, పెద్దబజార్‌లలో నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే జగన్‌మోహనరావు పాల్గొని వైఎస్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం 3వేల మందికి అన్న సమారాధన చేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు వేమా సురేష్ బాబు, ఎంపీటీసీ సభ్యులు మాడుగుల మధుబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ మాడుగుల శంకర్, నాయకులు కాలవ పెదబాబు, నంబూరు పెదబాబు, అమర్లపూడి యోహాన్, శేషం వాసుబాబు, దేవరకొండ గురవయ్య, తంగిరాల సృజినీకుమార్, శంకరరావు, యాదాల క్రీస్తురాజు, మాడుగుల సామ్యేలు, గొర్రెపాటి సతీష్, దేవిరెడ్డి శ్రీనివాసరావు, గ్రంధి ఆదిత్య, ఉప్పు వెంకటస్వామి, దాసరి రాజా, యర్రంశెట్టి బాలయ్య, మన్నె శ్రీను, బడేటి మల్లి, దాది బుచ్చిబాబు, బొక్కిసం కోటేశ్వరరావు, వేమా శివకోటి, మంగినేని బుడ్డియ్య, గుగులోతు శివనాయక్, నారిశెట్టి శ్రీనివాసరావు, ఎం.పాండు తదితరులు పాల్గొన్నారు.

ఆయా గ్రామాల్లో..

పరిటాల గ్రామంలో సర్పంచి యద్దనపూడి ఆనందజ్యోత్స్న, చింతా రవీంద్రనాథ్, గండేపల్లిలో సర్పంచి రవికుమార్, సొసైటీ అధ్యక్షుడు ఎం.శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పిల్లి భాగ్యలక్ష్మి, ఉపసర్పంచి బెల్లంకొండ సుబ్బారావు, చెవిటికల్లులో సర్పంచి బుడ్డి విజయలక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు మంగిశెట్టి పుల్లారావు, గొట్టుముక్కలలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు గుదే అక్కారావు, కీసరలో పేరం నర్సమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు వేల్పుల ప్రశాంతి, ఎంపీటీసీ సభ్యులు పాపట్ల సీత, పరిటాల రాము, వేల్పుల రమేష్, పాపట్ల స్వామి, చలమల ప్రభాకర్, వేములపల్లి, ఎస్ అమరవరం గ్రామాల్లో కోదాటి సీతారాం, రామకృష్ణ, కొత్తపేటలో సర్పంచి ప్రత్తిపాటి సునీత, ఉపసర్పంచి ముప్పాళ్ల సత్యనారాయణ, మాజీ సర్పంచులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, ప్రత్తిపాటి నరసింహారావు, గనిఆత్కూరులో పాటిబండ్ల హరిజగన్నాధరావు, మోగులూరులో బండి మల్లికార్జునరావు, ఆవల సామ్రాజ్యం ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతిని నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.

జగ్గయ్యపేట మండలంలో..

జగ్గయ్యపేట: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలను జగ్గయ్యపేట మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అనుమంచిపల్లి ఎస్సీకాలనీలో గ్రామపార్టీ నాయకులు వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. మండలంలోని గంద్రాయి, పోచంపల్లి, ముక్త్యాల, షేర్‌మహ్మద్ పేట, చిల్లకల్లు గ్రామాల్లో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి కేకులు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు త్రివేణి, బూతుకూరి లక్ష్మీనాగిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



గండేపల్లిలో నివాళులర్పిస్తున్న నాయకులు



వత్సవాయిలో నివాళులర్పిస్తున్న నాయకులు



అల్లూరులో కేక్ కట్ చేస్తున్న నాయకులు

ప్రజల హృదయాల్లో వైఎస్సార్



పేట బస్టాండ్ సెంటర్‌లో వైఎస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఉదయభాను, నాయకులు

జగ్గయ్యపేట అర్బన్ : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి భౌతికంగా మనమధ్య లేకపోయినా ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచి ఉన్నారని మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. వైఎస్సార్ ఆశయాల సాధనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి వేడుకలను జగ్గయ్యపేట పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఉదయభాను ఇంటి నుంచి బైకులు, కార్లతో ర్యాలీగా బయలుదేరి విలియంపేట చేరుకున్నారు. అక్కడ ఉన్న వైఎస్సార్ విగ్రహానికి ఉదయభాను, కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్(చిన్నా), స్థానిక నాయకులు ఉప్పెల్లి పెంటయ్య, చెరుకుమల్లి రాంబాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. బలుసుపాడు సెంటర్, కోదాడ రోడ్, బస్టాండ్ సెంటర్, బైపాస్ రోడ్ వైఎస్ సర్కిల్‌లోని వైఎస్సార్ విగ్రహాలకు ఉదయభానుతోపాటు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉదయభాను మాట్లాడుతూ పాదయాత్రలో పేదల కష్టాలు చూసి చలించిన వైఎస్సార్ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఆరోగ్యశ్రీని అమలు చేసి కోట్లాదిమందికి ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందించి పేదల గుండెల్లో గూడు కట్టుకున్నారన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, ఫీజురీయంబర్స్‌మెంట్, పావలావడ్డీకి రుణాలు, 108, 104 అంబులెన్స్‌లు పథకాలను అమలుచేసి ప్రజలను ఆదుకున్నారన్నారు. వైఎస్ ఆశయాల సాధనలో ముందుకు సాగుతున్న ఆయన వారసుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అందరం అండగా ఉందామని పిలుపునిచ్చారు. అదే వైఎస్సార్‌కు మనమిచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. వైఎస్సార్‌కు నివాళులర్పించిన వారిలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, ఏఎంసీ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, పట్టణ యూత్ అధ్యక్షుడు ఆవాల భవానీప్రసాద్, పట్టణ సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్ర, కౌన్సిలర్లు రోశయ్య, కొలగాని రాము, నాయకులు బద్దూనాయక్, ఫిరోజ్‌ఖాన్, షేక్ జుబేర్, తన్నీరు నాగేంద్ర, కాశి కిషోర్, జాన్‌బాషా, సత్తార్, పూసాల పుల్లారావు, దువ్వల రామ కృష్ణ, అల్లూరి భాస్కర్, ముసిని శివ, గుంజ లక్ష్మణరావు, న్యాయవాది సామినేని రాము పాల్గొన్నారు.



విలియంపేటలో నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతున్న మాజీ ప్రభుత్వ విప్ ఉదయభాను, హాజరైన నాయకులు



పొన్నవరంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ నాగమణి, నాయకులు



కంచికచర్లలో కేక్ కట్ చేస్తున్న డాక్టర్ జగన్‌మోహనరావు, పక్కన వేమా సురేష్‌బాబు, నాయకులు



పెనుగంచిప్రోలులో నివాళులర్పిస్తున్న సర్పంచి పద్మకుమారి, వేల్పుల రవికుమార్, భాస్కరరావు, నాయకులు, గ్రామస్తులు

కార్యకర్తలకు అండగా ఉంటాం

ఎమ్మెల్సీ అరుణకుమార్



పార్టీ కార్యాలయంలో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ అరుణకుమార్



పల్లగిరిలో మహిళలతో కలిసి కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్సీ అరుణకుమార్, నాయకులు

నందిగామ టౌన్: టీడీపీ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే ప్రజలకు విధ్వంసక పాలనను చూపిస్తున్నారని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ కుమార్ అన్నారు. మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకుని స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్ విగ్రహానికి సోమవారం ఆయన పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ అరుణకుమార్ మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. అధికారదర్పంతో దాడులకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ప్రజలు అధికారాన్ని కట్టబెట్టింది రాక్షసపాలన సాగించేందుకు కాదని, ప్రజాపాలన సాగించాలని ఆయన సూచించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో నందిగామకు 100 పడకల ఆస్పత్రి, కేంద్రీయ విద్యాలయం మంజూరు చేయించామని, వాటిని పూర్తి చేయాల్సిన బాధ్యత రాష్ట్రప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యేపై ఉందన్నారు. అనంతరం ఆయన స్థానిక ముక్కపాటినగర్, మండలంలోని అంబారుపేట, పల్లగిరి గ్రామాల్లో నిర్వహించిన వైఎస్సార్ జయంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. వైఎస్‌కు నివాళులర్పించిన వారిలో ఎంపీపీ ఆకుల రంగా, జెడ్పీటీసీ సభ్యుడు గాదెల వెంకటేశ్వరరావు, నాయకులు మంగునూరు కొండారెడ్డి, నెలకుదిటి శివ నాగేశ్వరరావు, అయిలపోగు రమ, గోనెల సీతా రామయ్య, చాగంటి రవికిరణ్‌రెడ్డి, చిలుకూరి బుచ్చిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుడు ఆవుల వెంకటేష్‌కు గ్రామస్తుల నివాళులు



ఆవుల వెంకటేష్ అంతిమయాత్రలో పాల్గొన్న గ్రామస్తులు



విలపిస్తున్న వెంకటేష్ భార్య, పిల్లలు

బూదవాడ(జగ్గయ్యపేట): గ్రామంలోని అల్ట్రాటెక్ కర్మాగారంలో పేలుడు ధాటికి తీవ్రంగా గాయపడి విజయవాడలో చికిత్సపొందుతున్న గ్రామానికి చెందిన ఆవుల వెంకటేష్ ఆదివారం రాత్రి మృతిచెందాడు. వెంకటేష్ మృతదేహాన్ని సోమవారం సాయంత్రం గ్రామానికి తీసుకురాగా, పెద్దసంఖ్యలో గ్రామస్తులు తరలి వచ్చి ఆయనకు నివాళులర్పించారు. మృతుడి కుటుంసభ్యులను ఓదార్చారు. అనంతరం గ్రామంలో వెంకటేష్ అంతిమయాత్ర నిర్వహించారు.

తల్లడిల్లిన కుటుంబం..

వెంకటేష్ మృతితో అతని కుటుంబ సభ్యులు తల్లడిల్లిపోతున్నారు. పదేళ్లుగా సిమెంట్ కర్మాగారంలో కార్మికుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న వెంకటేష్ మృతితో ఆకుటుంబంలో అంధకారం అలముకుంది. మృతుడికి భార్య, ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. మృతుడి తండ్రి పక్షవాతంతో బాధపడుతుండగా, తల్లి కూడా అనారోగ్యంతో ఇబ్బందిపడుతోంది. ఫ్యాక్టరీ ప్రమాదంలో వెంకటేష్ మృతిచెందడంతో ఇక మాకు దిక్కెవరు అంటూ అతని కుటుంబసభ్యులు రోదిస్తున్న తీరు అందరినీ కలచివేసింది.

కట్టలేరుకు జలకళ

నందిగామ: ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు కట్టలేరుకు నీరు చేరుకుంది. నందిగామ మండలం దాములూరు కూడలి వద్ద వైరా, కట్టలేరు ఉపనదులు కలుస్తాయి. ఇవి రెండూ తెలంగాణ ప్రాంతం నుంచి దిగువకు ప్రవహిస్తూ ఉంటాయి. ప్రస్తుతానికి వైరా నదిలో చుక్కనీరు లేకపోగా, కట్టలేరుకు మాత్రం ఆదివారం రాత్రి నుంచి నీటిరాక ప్రారంభమైంది. ప్రస్తుతం కట్టలేరు జలకళను సంతరించుకుంది.